# పాప భీతి ఈనాడు ఉందా?

ఈ సృష్టిలో ప్రతి ఒక్క చర్యకి ఫలితం ఏర్పడుచున్నది. దీనినే యాక్షన్ నుండి రియాక్షన్ అందురు. ఈ రియాక్షన్ రెండు రకములు. ఒకటి పాజిటివ్, రెండు నెగిటివ్. ఈ నెగిటివ్ యాక్షన్ చర్యనే హైందువులు పాపం అందురు. చేసిన అధర్మ లేక అన్యాయ లేక దుర్మార్గపనియొక్కరియాక్షన్ పాపం అందురు. ఈ పాపం నుండి ఎవరూ ఎప్పటికి తప్పించుకోలేరు. వారిని వారి సంతానాన్ని ఏదోఒక సమయంలో తప్పక నాశనం చేస్తుంది. అది ఒక బడభాగ్ని, దీనిని ఎవరూ తప్పించుకోలేరు. కాని తాత్కాలికంగా సంతోషంతో జీవించినప్పటికి తరువాత ఆ సంతోష క్షణాలన్నీ దుఃఖ క్షణాలుగా మారి గతకాలంలో జరిగిన పని యొక్క ఫలితాలను అనుభవించక తప్పదు. ఎవరు ఏ పాపం చేస్తే అదే పాపం వార్కి తగులుతుంది. తండ్రి – తల్లి చేసిన పాప పనుల యొక్క పూర్తి ఫలితాలను వారి సంతానం తప్పక అనుభవిస్తుంది. వడ్డీతో సహా వారు అనుభవించక తప్పదు.

ఈ పాపభీతి లేనివారు, ఈ విధమైన జ్ఞానం కొదవపడినవారు హత్యలు, దుర్మార్గాలు – రాక్షస చర్యలు చేస్తుంటారు. చివరికి వారి సంతానమే దూర భవిష్యత్తులో ఫలితాలను అనుభవిస్తారు. ధన బలం, అధికార బలం, పదవీ బలం, బంధుబలంతో విర్రవీగిన ఒకనాటి పెద్దల పాపపు చర్యలకు ఈనాడు వారి వంశాలు సర్వనాశనం అయ్యాయి.

ఈ ఆధునిక యుగంలో ముఖ్యంగా మన భరతభూమిలో ధన మద వాసులు అనేక అకృత్యాలు చేస్తూ వికటపు నవ్వు నవ్వుచున్నారు. చేసే దుర్మార్గాలు చేస్తూ, హోమాలు, దానాలు, క్రతువులతో సరిచేసుకోవాలని చూస్తున్నారు. ఒక పాపపు కార్యం మరో మంచి కార్యంతో తొలగదు. దేని రియాక్షన్ దానిదే. ముఖ్యంగా ధన గర్వబలం, అధికార గర్వములతో మనిషి సాగించే హింస యొక్కఫలితాలు తీవ్రంగానే ఉండును. ఈ ఆధునిక కాలంలో పాప పుణ్యాలేమిటి అంతా సైన్స్, రాకెట్లలో మనిషి చంద్ర మండలానికి వెళ్ళాడు. పిచ్చివాగుడు వాగకు అని భాషించవచ్చు. అట్టివారు ఏదో ఒక రోజు తీవ్ర పశ్చాత్తాపానికి గురికాక తప్పదు. కాని ఆనాడు ఎలాంటి మార్పుకి అవకాశం ఉండదు. అవకాశాలు ఉండవు.

**– పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key 